**1983 ఉగాది కథానికల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ!**

రాజేశ్వరి శోకదేవతలా వుంది.

కళ్ళ వెంబడి-మంచుగడ్డనుంచి ఊరే నీటిచుక్కల్లా కన్నీరు ఉబుకుతూ, తలగడను తడిపేస్తోంది.

మంచం మీద, ఆమె చుట్టూ పడివున్న ఉత్తరాల మీద కాంతి దస్తూరి కనిపించకుండా వుండుండి కన్నీటి పొరలు అడ్డుకుంటున్నాయ్.




# ఓ ఇంటి రామాయణం

## యర్రంశెట్టి సాయి

“రాజీ,

అత్తగారింటి కొచ్చానన్నమాటేగాని మనసంతా నీమీదే వుంది. ఇక్కడ మా అత్తగారు, ఆడబడుచులూ, మీ బావగారూ— అంతా నన్ను ఓ దేవతలాగా చూచుకుంటున్నారు. కాలుకింద పెట్టనీయడంలేదు. కట్నం అయిదువేలు తగ్గించుకోమంటే, మన సంబంధం వదులుకోడానికి సిద్ధపడింది వీరేనా అని ఆశ్చర్యంగా వుంటుంది నాకు. అమ్మ, నాన్నలకంటే కూడా నీతో ఎక్కువగా ఏర్పడ్డ అనుబంధంవల్ల క్షణక్షణానికీ నువ్వే గుర్తుకొస్తున్నావ్ రాజీ! ఈ పాటికి రాజీ కాలేజికి బయల్దేరి వుంటుంది. ఈ పాటికి రాజీ కాలేజినుంచి వచ్చి వుంటుంది. ఈ పాటికి రాజీ డాబా మీద కూర్చుని చదువుతూండి ఉంటుంది-ఇదే అనుకుంటూ ఉంటాను. అలా ఆలోచిస్తుంటె కొంచెం బాధగా అనిపించినా-ఆ బాధలోనే ఒక విధమయిన సంతృప్తిగా కూడా ఉంటోంది. వీలయినంత త్వరలో ఒకసారివచ్చి మీ అందరినీ చూడా




అని ఉంది. అదెన్ని రోజులకు కుదురుతుందో ఏమో......"

ఆ ఉత్తరం ముక్కలుముక్కలుగా చింపేసింది రాజీ. అప్రయత్నంగానే మరో ఉత్తరం తీసి చూసింది.

"రాజీ!

పదిరోజులయి పోయింది నీ ఉత్తరం వచ్చి. ఉత్తరం రాద్దామని అప్పటి నుంచీ అనుకుంటూనే ఆలస్యం చేశాను. కారణం ఏమిటో తెలుసా— బద్ధకం! ఏ పనీ లేక పోయేసరికి బద్ధకం తెగ ఎక్కువయి పోయింది.

అమ్మా నాన్నలను చూడాలని వుందని ఆయనతో చెప్పాను. ఆయన "అమ్మ నడుగు" అన్నారు. అత్తయ్య నడగాలంటే ఏదో బెరుకుగా వుంది. అత్తయ్య ఎప్పుడూ ఆయనగారికోసం చూసిన సంబంధాల గురించి ఒకటే వర్ణిస్తూ చెప్తూంటుంది. ఒకరు యాభయ్ వేలు కట్నం ఇస్తామన్నారట! ఇంకొకరు నలభై వేలు ఇస్తామన్నారట! ఏవో చిన్న కారణాల వల్ల అంతటి మహత్తరమయిన సంబంధాలు వదులుకున్నారట! అలా చెప్తూంటె నాకెంతో చిరాగ్గా వుంటుంది. కానీ తప్పదు కదా! చెప్పేవన్నీ చిరునవ్వుతో వింటూంటాను. నేను రేడియో ఎప్పుడూ వింటూంటె "నీకు ఉత్తమశ్రోత బహుమతి ఇవ్వాలే" అంటూ ఆటలు పట్టించేదానివి గుర్తుందా? ఆ అలవాటు ఇప్పుడెంత ఉపయోగపడిందో చూశావా మరి! ..............."

* * *

"రాజీ,

నేనూ, మీ బావగారూ ఉగాది పండుగకు ఇంటికొస్తున్నాము. నిజానికి ఇక్కడికొచ్చిన దగ్గర్నుంచీ ఎదురుచూస్తున్నాను, ఎప్పుడు మిమ్మల్ని చూస్తానా అని! కానీ ఇప్పుడు ఆ సంతోషం లేదు. ఎందుకో తెలుసా రాజీ! నిన్న మా అత్తయ్య పిలిచి నేను ఈ పండగకు అమ్మా నాన్నలను ఏమేం వస్తువులు పండుగ బహుమతులుగా అడిగి తేవాలో ఓ లిస్ట్ చదివి చెప్పింది. నాకు ఆమె అంటే మొదటిసారిగా ఎంతో అసహ్యం కలిగింది. ఈ విషయం మీ బావగారి దగ్గర ప్రస్తావించాను. ఆమె కోర్కెలను ఆయన తప్పకుండా నిరసిస్తారని అభిప్రాయపడ్డాను. కానీ ఆయనేమన్నారో తెలుసా రాజీ! "మొదటి పండగకదా! ఆ మాత్రం ఖర్చు చేయలేకపోతే ఎలా మీ వాళ్ళు?" అని తేలిగ్గా అనేశారు. అప్పుడు గాని ఆయన అంతర్యం నాకు అర్థంకాలేదు.

"మావాళ్ళు ఎన్నో అప్పులుచేసి పెళ్ళిచేశారండీ! ఇప్పుడు వీటన్నిటికీ ముష్టిఎత్తుకోవాల్సి వస్తుంది" అన్నాను రోషంగా.

"ఇవన్నీ ఫార్మాలిటీస్-తప్పదు మరి" అన్నారు నవ్వుతూ. ఇప్పుడు నాకేం చేయాలో అర్థం కావటంలేదు. ఇంక ఉత్తరం రాయ బుద్ధి కావటంలేదు. మనసు బావుండలేదు...."

* * *

"రాజీ.

మేము మనింటి నుంచి ఇక్కడికొచ్చేశాక పెద్ద యుద్ధం జరిగింది. మీ బావగారితో సహా అందరూ నన్ను నానామాటలూ అంటున్నారు. నేను చేసిన తప్పిదం- వాళ్ళడిగిన లిస్ట్ గురించి అమ్మా నాన్నలతో నేను మాట్లాడలేకపోవడం! ఎవరెన్ని అన్నా నేను మా వాళ్ళనేమీ అడగడానికి సిద్ధంగా లేనని చెప్పాను. దాంతో నన్ను ఇంట్లో అందరూ చీడపురుగులా చూస్తున్నారు. మొత్తం ఇంటి పనంతా నాతోనే చేయిస్తున్నారు. ఈ పని నాకేం కష్టం కాదులే! కానీ ఆ వస్తువులు నాన్నని తెచ్చిమ్మని గొడవ చేయకుండా ఉంటే చాలు ఇలాంటి వెన్నయినా భరిస్తాను. ఈ సంగతులేమీ అమ్మా నాన్నలకు చెప్పకేం?...."

* * *

"రాజీ!

చివరకు వీళ్ళంతా కలిసి ఏం చేశారో చూశావా? నాన్నకి ఉత్తరం రాశారు. 'లిస్ట్‌లోని వస్తువులు ఇవ్వకపోతే మీ అమ్మాయిని తీసుకెళ్ళిపొండి' అని రాశారుట. ఈ విషయం నాన్న దగ్గర నుంచి జవాబు వచ్చాకగానీ నాకు తెలీలేదు.

నాన్న ఒక పిచ్చివాడు! వాళ్ళడిగినవన్నీ వీలుచూసుకుని ఇస్తానని రాశారు. అలా ఎందుకు రాశారో నాకు తెలీటంలేదు. 'నా వల్లకాదు' అని రాస్తే ఏం చేసేవాళ్ళు? మీ రెన్ని బాధలు పడుతున్నారో అని ఒకటే ఇదిగా వుంది. దయచేసి నాన్నతో చెప్పు రాజీ! ఇప్పటికే నానా ఇబ్బందులూ పడుతున్నారో వక్క! ఇంకా ఎందుకివన్నీ ఇవ్వటం? "ప్రస్తుతం నేనేమీ ఇవ్వలేను" అని మా అత్తయ్యవాళ్ళకు ఉత్తరం రాసేయమను! తరువాత ఏం జరగాల నుంటే అదే జరుగుతుంది. నన్ను ఇంతకంటె ఇంకేం హింసించగలరు వాళ్లు?..."

* * *

"రాజీ!

ఇవాళ మొదటి సారిగా ఆయన చేతిలో దెబ్బలు తిన్నాను. ఊహ తెలిశాక నన్నెవ్వరూ కొట్టలేదు. ఎలిమెంటరీ స్కూల్లో మా ఏకాంబరం టీచరుగానీ, ఇంట్లో అమ్మా నాన్నలుగానీ - తప్పుచేసినా సరిదిద్దే వారుగానీ కొట్టటం జరగలేదు. అందుకనే నేమో ఇక్కడ దెబ్బలు తింటున్నాను. నేను చేసిన తప్పేమిటో తెలుసా? వాళ్ళు చెప్పిన విధంగా నాన్నకు ఉత్తరం రాయడానికి నిరాకరించడం! ఆయన మూర్ఖత్వం చూస్తే నాకు నవ్వాలో ఏడవాలో తెలీటం లేదు. కొట్టి ఆడదాన్ని మార్చేయగలరా?

రాజీ! ఏ పరిస్థితుల్లోనూ నువ్వు మాత్రం ఇలాంటి దిక్కుమాలిన సంబంధం చేసుకోవద్దు. అతని గురించీ, అతని బుద్ధి గురించీ, కక్కుర్తిపడే గుణం గురించీ, భార్య కంటె డబ్బే విలువగలదని నమ్మే మూర్ఖత్వం గురించీ- పూర్తిగా తెలుసుకుని— వీటన్నిటికీ దూరంగావుండే మనిషిని చేసుకో! ఒకవేళ అలాంటి వ్యక్తి దొరకకపోతే పెళ్ళే చేసుకోవద్దు! పెళ్ళి లేకపోతేనేం? హాయిగా ఉద్యోగం చేసుకుంటూ బ్రతకలేవా?...."

* * *

"రాజీ,

చాలా నెలలయిపోయింది కదూ నీకు

ఉత్తరం రాసి? నీ ఉత్తరాలు చేరుతున్నాయి కాని. అన్నీ మా అత్తయ్య. మా పెద్దాడ పడచు కలిసి నాకు ఇవ్వకుండా చింపిపారేస్తున్నారు. నీకు ఉత్తరం రాయడానికి కావలసిన కవరుఖరీదు కూడా నా దగ్గరలేదు. పక్కింటి పాపను బ్రతిమాలితే ఆమె తన పాకెట్ మనీతో ఓ కవరు కొని ఇచ్చింది. తీరా కవరు చేతికొచ్చాక జ్వరం- రెండు నెలల పాటు మంచం దిగలేని పరిస్థితి. కానీ అలాగే ఇంటి పనంతా చేయాల్సిందే! ఇలాంటి జీవితం గడిపేబదులు చచ్చిపోతే నేం అనిపించింది. ఈ గొడవ లిలా వుంటే మరో కొత్త సమస్య! ఆయన పని చేస్తున్న ఆఫీసులో ఒకావిడ తనను ప్రేమించిందట! ఇద్దరూ పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నారట! అందుకు నేను అడ్డంగా వున్నానట. నేను ఛస్తే తన జీవితం బాగుపడుతుందట! ఇలా సాధింపు ఎక్కువయిపోతోంది. నాకూ చావాలనే వుందిగానీ ఎలా? బలవంతంగా ప్రాణం తీసుకోవడం మాటలా? దానికూ్కడా చాలా తెగింపు కావాలి. నువ్వేమీ గాభరా పడవద్దు. నేను చచ్చిపోనులే! అంత ధైర్యం నాకు....”

*       *       *

“రాజీ.

ఇంట్లో ఎవరూ లేని సమయంలో నీ ఉత్తరం నాకు అందింది. మా ఇంటి పక్కన ఓ పాప ఉందని చెప్పానుకదా! ఆ పాప నా పరిస్థితి అంతా గమనించి వాళ్ళింట్లో చెప్పినట్లుంది.ఆ పాప అన్నయ్య అత్తయ్యా వాళ్ళందరూ పెళ్ళికెళ్ళినవిషయం తెలుసు కుని నా దగ్గరకొచ్చాడు. “నేను మీ తమ్ముడిననుకోండి! మిమ్మల్ని ఈ రాక్షసులు పెడుతున్న బాధలన్నీ నాకు తెలుసు! మీకేమయినా సహాయం కావాలంటే నాకు చెప్పండి! రెండో కంటికి తెలీకుండా చేస్తాను" అని చెప్పాడు.

అంతటి సానుభూతి ముక్కూముఖం తెలీని వ్యక్తి నుంచి లభించేసరికి ఒక్కసారిగా ఏడుపొచ్చేసింది.

“నాకేమీ అఖ్ఖర్లేదు.దయచేసి వెళ్ళిపోండి” అన్నాను. అతను వెళ్ళిపోయాడు. సరిగ్గా అప్పుడే పోస్ట్‌మన్ నీ లెటర్ ఇచ్చాడు. నన్ను ఈ సంసారం వదలి మనింటికి శాశ్వతంగా వచ్చేయమని రాశావు. కానీ అది అంత తేలికయినపనా రాజీ? కష్టమో. నష్టమో భర్త దగ్గర పడివుండే ఆడదానికే గౌరవం లభించేది. భర్తనొదిలిన ఆడదాని పరిస్థితి ఎలా వుంటుందో, ఆమెను ఎంత హీనంగా చూస్తారో నీకు తెలీదూ? మన చిన్నప్పుడు ఆచార్యులగారింట్లో వుండే సుందరి నీకు గుర్తుందా? ఆమె భర్తను వదిలేసిందనే అందరూ— అన్నదమ్ములూ. అక్కచెల్లెళ్ళు వదినలు. మరదళ్ళు— అడుగడుగుకీ అవమానపరుస్తూండేవారు. నాకూ అలా జరుగుతుందని కాదు. మీరందరూ నన్ను ప్రేమగానే చూడవచ్చు. అయినా అది వాంఛనీయం కాదని అనిపిస్తోంది. ఇంకేం రాయను?..........”

*       *       *

“రాజీ,

నీ పెళ్ళి అయిపోయి ఇవాల్టికి పది రోజులయింది కదూ! నేనెంత దురదృష్టవంతురాలినో చూడు! సొంత చెల్లెలి పెళ్ళికి రాలేకపోయాను. నన్ను పెళ్ళికి తీసుకెళ్ళడానికని నాన్న ఇక్కడికొచ్చినప్పుడు మా వాళ్ళు చేసిన రభస అంతా నాన్నద్వారా మీకు




ముస్తాబులో మార్పు!
సరిక్రొత్త అకర్షణీయమైన సీసాలలో
లోధ్ర
బాధారహిత ప్రకృతి సిద్ధమయిన ఆరోగ్యమును స్త్రీలకు 80 సంవత్సరములుగా ఇచ్చుచున్నది.
ఉచిత వైద్య సలహాకు ఈ కూపనును పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు: ____________
విలాసము: ____________
____________PIN________
ఏజంట్లు: సీతారామ్ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్, విజయవాడ - సికిందరాబాద్
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14




శుభవార్త!
అన్నిరకముల నొప్పులు, బ్లడ్‌ప్రెషర్, చర్మవ్యాధులు, నరాల జబ్బులు, స్త్రీల గర్భాశయ వ్యాధులు, సుఖవ్యాధులు, చక్కెర వ్యాధి, మూలశంఖ, పిల్లలు లేకపోవుట మొదలైన వ్యాధులను మా వైద్యశాల ప్రధాన వైద్యులు, డాక్టర్ ఎన్.ఎస్. రావుగారు నాడీ పరీక్షతో వైద్యము చేయుదురు. పరీక్ష ఫీజు రు. 15/- వ్యాధినిబట్టి చికిత్స చేయుదురు. మందులు వారే ఇస్తారు.
ప్రతినెల క్యాంపుల వివరము:
హైదరాబాద్ : 1, 2, 3 తేదీలు: జయా లాడ్జి, కోటి.
కర్నూలు : 5వ తేది: ఉడిపి హోటల్, (పెద్ద మార్కెట్ వద్ద)
గుంతకల్ : 6వ తేది: శ్రీలాడ్జి.
తిరుపతి : 7వ తేది: హోటల్ విక్రమం, ఆర్.టి.సి. బస్‌స్టాండ్ ఎదుట.
మద్రాసు : 9, 10 తేదీలు: విజయ మాన్షన్. ఫ్రాన్సిస్ జోసఫ్ స్ట్రీటు, జి.టి., హైకోర్టు ఎదురుగా.
నెల్లూరు : 11వ తేది: రాఘవ విహార్.
సంప్రదించు కాలము: ఉ॥ 7 గంటలనుండి సా॥ 4 గంటల వరకు
ఎన్. ఎస్. రావ్స్ క్లినిక్
ప్లాట్ నెం. 471, జూబిలీ హిల్స్ రోడ్, నెం. 36, హైదరాబాద్-500 034




తెలిసే వుంటుంది.

ఇప్పుడు నా అవతారం ఎలా వుందో తెలుసా? నా ఫొటో ఒకటి తీసి పంపించాలని ఉంది. తలకి కట్టు, బొమికలు కనిపించే శరీరం, గుంటలు పడిపోయిన కళ్ళూ— రాజీ! నేను టెన్తుక్లాస్ చదివేటప్పుడు మా క్లాసు పిల్లలతో ఎక్స్‌కర్షన్‌కి వెళ్ళాను గుర్తుందా? అక్కడ నేనూ, అరుణా కలసి ఓ ఫొటో దిగాము! అది మన ఆల్బమ్‌లో ఉందనుకుంటాను. ఆ ఫొటో పక్కనే ఇప్పటి ఫొటో పెడితే భలే తమాషాగా ఉంటుందిలే! కానీ ఇప్పుడు నా ముఖానికి నన్నెవరు ఫొటోతీస్తారు?

మీ ఆయన గురించి అన్నీ తెలుసుకునే పెళ్ళి చేసుకుంటున్నానని ఉత్తరంలో రాశావు! నిజంగా ఎంత అదృష్టమే నీది! పోనీలే! నా జీవితం ఎలాగూ నాశనమయింది! కానీ నా జీవితం ఓ చక్కని నీతి కథ నేర్పి నీ జీవితాన్ని బాగు చేసిందికదా! అంతేచాలు; నువ్ రాసే ఉత్తరాలు నాకెలా అందుతున్నాయా అని ఆశ్చర్యంగా వుంది కదూ? పాపం- ఆ పక్కింటి పావ వాళ్ళన్నయ్య- పోస్ట్‌మన్ దగ్గర్నుంచీ నా పేరున ఉన్న ఉత్తరం తీసుకుని పాప ద్వారా నాకు చేరేలా చేస్తున్నాడు. నిజంగా ఇదెంత గొప్ప సహాయమో కదూ? నాకు జీవితంలో ఆసక్తి కలిగించే విషయాలు రెండే రెండు మిగిలాయ్! నీ ఉత్తరాలు చదవడం, నీకు ఉత్తరాలు రాయడం! ఈ రెండూకూడా దక్కకపోతే నేనేమయిపోతానో నాకే తెలీదు...."

* * *

"రాజీ!

నీ ఉత్తరం చూస్తే నాకు ఏడుపొచ్చింది. ఎందుకంత ప్రేమ నా మీద నీకు? నేను నీకోసం ఏం చేశాననీ? నా బాధలన్నీ వెళ్ళగక్కి నీ మనశ్శాంతి కరువు చేస్తున్నదానిని! నా తల బాండేజీ కథేముంది?! నా మీద అనుమానంగా ఉందిట ఆయనకు. అందుకని తల పగల గొట్టారు. "అనుమానం" అంటే అర్థమయిందికదూ? నా "శీలం" మీద అనుమానం అన్నమాట! పక్కింటి పావ వాళ్ళన్నయ్య పోస్ట్‌మన్ దగ్గర తీసుకున్న నీ ఉత్తరం పాప ద్వారా నాకు పంపించడం అత్తయ్య చూసిందట! "వాడికీ నీకు సంబంధం ఉంది" అంటూ నానా గొడవ చేసింది. చీపురుతో కొట్టింది. అక్కడికీ కసి తీరక ఆయన ఆఫీస్‌నుంచి వచ్చాక చెప్పింది. అక్కడి నుంచి రాత్రి పదింటి వరకూ ఆయన చేతిలో గొడ్డులా దెబ్బలు తిన్నాను. రాత్రి పదింటికి "మీ ఇంటికి పో! ఇంకొక్క క్షణం కూడా ఈ ఇంట్లో వుండటానికి వీల్లేదని" బయటకు గెంటారు. రాత్రంతా బయటే జాగారం చేశాను.

సరే ఆ గొడవంతా ఎందుకులే ఇప్పుడు!

నాకు మంచిరోజులు రాబోతున్నాయ్. ఆశ్చర్యపోతున్నావ్ కదూ? అబద్ధం కాదే! నిజమే! ఆయన వాళ్ళాఫీసులోని అమ్మాయిని పెళ్ళి చేసుకోబోతున్నారు. వచ్చే వారమే పెళ్ళి అనుకుంటాను. నాకు పిల్లలు పుట్టకపోవడంవల్ల- మరో స్త్రీని వివాహం చేసుకోడానికి నేనే అనుమతి పత్రం రాసిచ్చాను. నాకు ఇంక పిల్లలు పుట్టరని డాక్టర్ సర్టిఫికెట్ రాసిచ్చాడట! నాలుగు సార్లు నేను గర్భవతినయితే ఎందుకు గర్భస్రావం చేయించారో ఇప్పుడు అర్థమైంది నాకు! ఇంక ఉంటాను —జ్వరం పూర్తిగా తగ్గటంలేదు...."

* * *

"రాజీ.

నువ్విచ్చిన కొత్త అడ్రస్‌కే ఈ ఉత్తరం రాస్తున్నాను. కొత్తసంసారం ఎలా ఉంది? నాకు మంచిరోజులొచ్చాయనిసంబరపడ్డాను కదా. అవి కాస్తా వెనక్కుపోయాయ్ మళ్ళీ! అవికాస్తా వెనక్కు పోయాయ్ మళ్ళీ! అవి కాస్తా వెనక్కు పోయాయ్ మళ్ళీ! అవి కాస్తా వెనక్కు పోయాయ్ మళ్ళీ! రాజీ- నువ్విచ్చిన కొత్త అడ్రస్‌కే ఈ ఉత్తరం రాస్తున్నాను. కొత్త సంసారం ఎలావుంది! కొత్త సంసారం ఎలావుంది! నువ్విచ్చిన కొత్త అడ్రస్‌కే ఈఉత్తరం రాస్తున్నాను. నువ్విచ్చిన కొత్త అడ్రస్‌కే ఈ ఉత్తరం రాస్తున్నాను. కొత్త సంసారం—...."

* * *

"రాజీ.

చాలా రోజులయింది నీకు లెటర్ రాసి! కవరు దొరకలేదు రాద్దామంటే! నన్ను పుట్టింటికి పొమ్మని రోజూ వేధిస్తున్నారు. కొడుతున్నారు. అయినా నేను మొండికేశాను, నా శరీరం నాది కాదనుకున్నాను. ఆయన వాళ్ళాఫీసు అమ్మాయిని చేసుకుందామనుకున్న పెళ్ళి కాన్సిలయింది. నాతో పూర్తిగా తెగతెంపులు చేసుకుంటేగాని పెళ్ళికి వప్పుకోనని ఆ అమ్మాయి చెప్పిందట! అందుకని నన్ను గెంటెయ్యాలని ప్రయత్నం! చూద్దాం! ఎవరు గెలుస్తారో! నేను చిన్నప్పుడు మా స్కూల్ గేమ్స్‌లో అందరినీ ఓడించి ఫస్ట్ రాలేదూ? మన రేడియోమీద వాళ్ళిచ్చిన షీల్డ్ కూడా ఉంది కదా! మరిక్కడ మాత్రం గెలవలేనంటావా? రాజీ! వాళ్ళు కొట్టే దెబ్బలు లెక్కచేయడం ఏనాడో మానేశాను గానీ-అందరూ నేనో వ్యభిచారినని నిందించడం మాత్రం భరించ

లేకపోతున్నాను. ఎందుకనో తెలీటంలేదు. నేను వ్యభిచారిని కాదని ఋజువు చేసుకోవాలన్న కోరిక రోజురోజుకీ పెరిగిపోతోంది! కానీ ఎలా? చుట్టుపక్కల వాళ్ళందరూ ఆ ప్రచారం నమ్మడానికే ఎక్కువ ఆస్కారం ఉంది. ఆ కారణం చూపి నన్ను వదిలించుకోవచ్చని లాయరు చెప్పాడట ఆయనకు! ........"

*           *           *

"రాజీ,

ఇది నా ఆఖరి ఉత్తరం! నా పరిస్థితి నాకే అసహ్యం కలిగిస్తోంది. జీవితం ఇంక గడపలేను. ఎదిరించి పోరాడనూలేను! అలుపు వచ్చేసింది. ఎందుకో తెలుసా? ఎన్నయినా సహించగలను! ఎలాంటి హింస అయినా భరించగలను. కాని నేను శీలవతినికాదు అన్న ముద్రతో నన్ను ఇంటినుంచి గెంటబోతున్నారన్న విషయం నా మొండితనాన్ని పూర్తిగా హరించివేసింది. ఆడదానికి ఇంతకంటె అవమానం ఇంకేమయినా ఉంటుందా? ఇంతకంటె దురదృష్టం ఇంకేమయినా ఉంటుందా? అపనిందనుంచి బయటపడాలంటే ఇక ఒకే ఒక్క మార్గం మిగిలి ఉంది! ఇలాంటి పిరికి పని చేస్తున్నందుకు నువ్వు నన్ను హేళన చేయవచ్చు!

నీకో విషయం గుర్తుందా? నేనూ మన పక్కింటి సరస్వతీ చిన్నప్పుడు సరదాగా ఊంతచెట్టు వరకూ పరుగుపందెం వేసుకున్నాం! పందెం ఆఖర్లో నాకు అలుపు వచ్చేసింది. పరుగు ఆపేసి ఒగరుస్తూ నడవడం మొదలెట్టాను. దాంతో సరస్వతి

## మనిషి—మనసు

ఆనందానికి పొంగేదీ
  ఆ వేదనకి కృంగేది
మనిషి మనసు!
అందుకే—ఆ మనసుకి
గడిచిపోయిన ఆనందాల్ని
పదేపదే తలచుకుని
బాధల్ని పీదరికే రానీయకు!
బాధ అనిపించినప్పుడు
పాత జ్ఞాపకాలు తలచుకో
మనసంతా ఆ ఆనందపు
స్మృతుల హాయి నింపుకో!

—ప్రసన్న

గెలిచింది. నేను నడుస్తూ రావడం చూచి నువ్వు "షేమ్" "షేమ్" అంటూ అరిచావు, అవునా?

రాజీ! ఇప్పుడూ నేను చేస్తున్న పనికి అలాగే అరిచి హేళనచేయి! నీ అరుపు నాకు వినిపించకపోయినా ఫరవాలేదు. కానీ నువ్వు అరవాలి! నాలాగా అలసిపోయి జీవితం ముగించేవారికి నీ అరుపులు సిగ్గు కలిగించాలి. ఇంక వుంటానే! అమ్మా నాన్నలను జాగ్రత్తగా చూచుకో! నా గురించి బాధపడకు........"

*           *           *




శాంతి ఉత్తరాలన్నీ ముక్కముక్కలయి పోగుగా తయారయాయ్. చాలాసేపు ఆ ఉత్తరాలు చూస్తూ మౌనంగా రోదిస్తూండిపోయింది రాజీ.

"అక్కా! ఎవరో నీచులు నిందించారని ఇంత దారుణానికి ఒడిగట్టావా? నిన్ను ఇన్ని విధాలుగా హింసించిన ఆ దుర్మార్గుడినే అంటిపెట్టుకుని వుండేబదులు మనింటికి వచ్చేసి నీ జీవితం నువ్వు గడిపితే ఎంత బాగుండేది! నీకు చదువుంది. తెలివితేటలున్నాయ్! నీ పొట్ట నువ్వు పోషించుకునే ఆధారం నీకు దొరకకపోయేదా? ఎంత పిచ్చిపని చేశావక్కా....." కన్నీరు తుడుచుకుని పక్కనేవున్న అగ్గిపెట్టె తీసి ఆ ఉత్తరాల కుప్పకు నిప్పు అంటించబోయిందామె. అంతలోనే ఏదో గుర్తుకొచ్చినట్లు ఆగి లేచి హాల్లోకెళ్ళి టీపాయ్ మీదున్న న్యూస్ పేపర్ తీసుకొచ్చి మధ్య పేజీ ఓ సారి చూసింది మళ్ళీ.

శాంతి ఫొటో - అందంగా, ఆకర్షణీయంగా, పెళ్ళి అలంకరణలో మెరిసిపోతోంది. దాని కింద వాక్యాలు నల్లగా, శూలాల్లా గుచ్చుకుంటున్నాయ్.

"మమ్మల్ని దుఃఖసాగరంలో ముంచి భగవంతుని సన్నిధి చేరిన శాంతి ఆత్మశాంతి కోసం ప్రార్థిస్తూ విలపించే భర్త, అత్తగారు, ఆడపడుచులు."

ఆ న్యూస్ పేపర్ కూడా చిన్నచిన్న ముక్కలుగా చించి ఉత్తరాల పోగుమీద వేసి నిప్పంటించిందామె.

మరు క్షణంలో కాగితం కాలే వాసన, నల్లని పొగ గదంతా నిండి పోయినయ్. రెండు నిమిషాల్లో కాగితాలు మసి అయిపోయాయ్.

"అరె! ఏమిటోయ్! ఏం జరుగుతోంది?" అప్పుడే ఆఫీస్ నుంచి వచ్చిన భర్త గొంతు విని నెమ్మదిగా తల తిప్పి అతని వేపు చూసింది రాజి.

"పాత ఉత్తరాలు...." అంది క్లుప్తంగా.

"నీకు పిచ్చెక్కిందా ఏమిటి? కాగితాలు ఇంట్లో తగలేస్తారా ఎక్కడయినా?" ఆశ్చర్యంగా అన్నాడతను.

ఆమె ఏమీ మాట్లాడకుండా కాగితాల బూడిదంతా ఎత్తి బయటపారవేసి చేతులు కడుక్కొని వచ్చింది.

"ఇదిగో! ఊరంతా తిరిగి తిరిగి ఇవాళ ఓ బ్రహ్మాండమయిన పని చేశానోయ్. మన హాల్లో గోడకు పెట్టడానికని బ్రహ్మాండమయిన పెయింటింగ్ ఫ్రేమ్‌కట్టించి తెచ్చేశాను. చూస్తావా!"

పాకెట్ విప్పుతూ అన్నాడతను. చాలా పొడుగ్గా, వెడల్పుగా ఉందా ఫ్రేమ్.

అతను కాగితాలన్నీ లాగి దారాలు తెంచుతూంటే మౌనంగా, నిర్లిప్తంగా చూడ

## అంతా అనుకోవడంలో వుంది!

మద్రాసు రాష్ట్ర గవర్నరుగా పనిచేసిన కీర్తిశేషులు శ్రీప్రకాష్ చతురోక్తులు విసరడంలో ఘటికుడు. ఒక సమావేశం. ఆపైన విందులలో పాల్గొనడానికి ఆయన వెళ్ళారు. సమావేశం ఆలస్యంగా ప్రారంభం కావడంవలన అధ్యక్షులవారు ముందుగా అచ్చువేసి పంచబడిన తమ వుపన్యాసం తాము చదివినట్లుగా భావించవలసిందిగా సభ్యులను కోరారు. శ్రీ ప్రకాష్ లేచి "బహుశా ఆపైన విందు భోంచేసినట్లుగా భావించవలసిందిగా అధ్యక్షులవారు కోరబోరని ఆశిస్తున్నాను" అనగానే సభ నవ్వులతో నిండిపోయింది.

## దొరసాని

విశ్వనాథ సత్యనారాయణగారిని వారి మిత్రులొకరు గద్వాల్ మహారాణిగారి వద్దకు తీసుకుపోయారు. "వీరే విశ్వనాథ వారు. వీరు వ్రాసిన కిన్నెరసాని పాటలు చాలా ప్రసిద్ధి పొందాయి" అని పరిచయం చేశారు.

"కిన్నెరసాని? సాని మీద పాటలు ఏమిటండీ?" అని హేళనగా అన్నారు రాణీగారు.

విశ్వనాథ వారు మెల్లగా "అమ్మా! అందరూ మిమ్మల్ని దొరసానిగారని పిలుస్తారు. అంతమాత్రాన సాని అయిపోతారా?" అని ప్రశ్నించగా కోపంవచ్చినా ఏమీ అనలేక వూరుకున్నారు రాణీగారు.

## గుణపాఠం

1937 లో ప్రకాశం పంతులుగారు అవిభక్త మద్రాసు రాష్ట్ర రెవిన్యూ మంత్రిగా వున్నప్పుడు కొన్ని ఫైల్సు గురించి చర్చించడానికి రమ్మని రెవిన్యూ శాఖ కార్యదర్శి అయిన హాల్ అనే ఆంగ్లేయుడికి కబురు పంపారు. అతను రాకుండా తన అసిస్టెంట్ అయిన ఒక భారతీయుడుని పంపాడు.

"నేను పిలిచింది నీ బాస్‌ని కాని, నిన్ను కాదు" అని ప్రకాశంగారు అతడిని పంపివేశారు. విషయం తెల్సుకున్న దొర విధిలేక తనే వచ్చాడు. ప్రకాశంగారు అతడిని చూడనట్లుగా తన పని చూసుకోసాగారు. ఐదు నిముషాలు నిరీక్షించిన కార్యదర్శి "నన్నెందుకు రమ్మన్నారు? నా సమయం వృధా అవుతోంది" అని అసహనంగా అడిగాడు. పంతులుగారు వెంటనే, "నీ సమయంకన్నా, నీ మంత్రి సమయం ఎక్కువ విలువయినదని నీకు తెలియదా?" (డోంట్ యూ నో దట్ యువర్ మినిస్టర్స్ టైమ్ ఈజ్ మోర్ ప్రెషస్ దేన్ యువర్స్)అని ప్రశ్నించగా అతడు సిగ్గుపడి క్షమాపణ కోరాడు.

— పి. సత్యనారాయణరావు

సాగింది రాజీ.

"ఇదిచూసి మా ఆఫీస్ వాళ్ళందరూ ఇలాంటి దానికోసమే ఎగబడి ఆర్డర్లిచ్చారు. అందరికీ ఎంతో నచ్చిందట ఇది...."

ఆ పటం రెండు చేతులతో పట్టుకుని ఆమెకు చూపాడతను.

అభయహస్తం ఇస్తోన్న శ్రీరామచంద్రుడు. ఆయన పక్కనే అందంగా, దిగులుగా కనబడుతోన్న సీత బొమ్మ.

బొమ్మకు కిందుగా ఓపక్క సీత అందరి సమక్షంలో అగ్నిప్రవేశంచేసే దృశ్యం! మరోపక్క లవకుశులను అడవిలో అక్కున జేర్చుకున్న దృశ్యం.

"చాలా అద్భుతంగా ఉంది కదూ! రోజూ కాసేపు దీనివంక చూస్తే చాలు మనకూ కూడా పవిత్రత వస్తుంది" ఉత్సాహంగా చెప్తున్నాడతను. రాజీకి అతని మాటలు వినిపించటంలేదు! ఎదురుగ్గా అతను చూపుతూన్న సీతారాముల బొమ్మ కనిపించటంలేదు. రాములవారి స్థానంలో శాంతి భర్త కనబడుతున్నాడు. అగ్నిప్రవేశం జేస్తున్న సీత స్థానంలో వంటిమీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకున్న శాంతి కనబడుతోంది.

అకస్మాత్తుగా ఆమెలో ఆవేశం పొంగుకొచ్చింది.

ఎందుకో ఎవరిమీదో తెలీని కసి.

జగాన్నే కదిలించి వేసేంత శక్తి ఆవహించినదానిలా అతని చేతిలోని పటాన్ని అమాంతం లాక్కుని విపరీతమయిన బలంతో నేలకేసి కొట్టింది. అది ఎంత శక్తివంతంగా నేలకు కొట్టుకుందంటే — అద్దంతోపాటు లోపలి పెయింటింగ్ కూడా ముక్కలయి పోయేంతగా. అతను నివ్వెరపోయి మాట లేకుండా ఆమె వంక చూస్తూండిపోయాడు.

